PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 03-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 92 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:

## విపక్షాలకు మోదీ చురకలు



- దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలి అని ప్రధాని నరేంద్ర మోదీ సూచన.
- పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని విమర్శ.
- సభా సమయాల్లో డ్రామాలు, నినాదాలు వద్దని, చర్చలు తప్పనిసరని హితవు.
- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో మీడియాతో ప్రధాని మోదీ ప్రసంగం (సోమవారం).

2లో

# డ్రామా అంటే అది:

## ప్రధాని మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ప్రియాంకా గాంధీ

- శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు మోదీ మీడియాతో మాట్లాడుతూ చట్టసభల్లో డ్రామాలు వద్దని విపక్షాలకు చురకలు అంటించారు.
- కొత్త ఎంపీలకు స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తించాలని, సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలని సూచించారు.
- గత పదేళ్లుగా ప్రతిపక్షాల ఆట ప్రజలకు ఆమోదయోగ్యం కాదని, వారు వ్యూహాన్ని మార్చుకోవాలి, టిప్స్ ఇస్తాను అని ఎద్దేవా చేశారు.



2లో

# దూసుకెళ్తోన్న బుల్.. కొత్త రికార్డుల్లో సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత అంచనాలు, దేశీయంగా కొనుగోళ్ల అండతో బుల్ దూసుకెళ్తోంది. దీంతో సూచీలు కొత్త రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. సెన్సెక్స్ 86వేల మార్క్ దాటగా.. నిఫ్టీ 26,300 పైన కదలాడుతోంది.
ఉదయం 9.40 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 383 పాయింట్లు ఎగబాకి 86,089 వద్ద నిఫ్టీ (%చీఱట్ఎ%) 108 పాయింట్ల లాభంతో 26,311 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

మిగతాది 2లో

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు

: మంత్రి శ్రీధర్‌బాబు



2లో



# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

## హడ్కో చైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో చైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బులెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో చైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్టక్చన్) అంశాన్ని సీఎం హడ్కో చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

పేజి 2లో ▶

## దిత్వా తుపాను ఎఫెక్ట్..

### మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు



2లో

## తెలంగాణ మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సుల కేటాయింపు



హైదరాబాద్: తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న



# సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు: హరీశ్‌రావు



- సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటన ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఏం చేస్తోందని నిలదీశారు.
- శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు, రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడవా? అని ప్రశ్నించారు.
- ఎన్నికల సంఘం వెంటనే సమీక్షించి సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.
- విద్యుత్ శాఖను మొత్తం ఆంధ్రప్రదేశ్ అధికారులతో నింపుతున్నారని విమర్శించారు.

# సంపాదకీయం

## మానవీయ పునర్వికాసమే దేశభక్తి

దేశమంటే మట్టి కాదనీ దేశమంటే మనుషులేనని గొప్ప సత్యాన్ని తెలుగువారికి తెలియజెప్పిన మహా వైతాళికుడు గురజాడ అప్పారావు 110వ వర్థంతి ఆయన మహత్తర జీవితాన్ని, ఆశయాలనూ మరోసారి మన ముందు నిలుపుతున్నది. బ్రిటిష్ పాలనలో మెకాలే మనపై రుద్దిన వలసవాద వారసత్వం నుంచి బయటికి రావాలని ఈ మధ్య ప్రధాని మోడీ పార్లమెంటులో పిలుపునిచ్చారు. దానికి రెండు రోజుల ముందు అదే మోడీ గారే అయోధ్యలో రామమందిరంపై కాషాయధ్వజం ఎగరేస్తూ రామధర్మం పునఃప్రతిష్టించాలనీ ప్రవచించారు-మెకాలేకు విరుగుడు భారతీయులు సర్వతోముఖాభివృద్ధికి సాగిపోవడం తప్ప మనుధర్మం పునరుద్ధరణ కాదు. చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడవాలనీ, అన్నదమ్ముల్లా మతములన్నియు మెలగాలని గురజాడ వారసత్వం మనకు చెబుతుంది.

1862లో పుట్టి 1915లో మరణించిన గురజాడ అప్పారావు షష్టిపూర్తి అయినా చేసుకోలేదుగాని జాతికి అందించిన స్ఫూర్తి మాత్రం చిరస్మరణీయమైనది. మలిన వృత్తులు మాలవారని/ కులము నేర్చిన బలియురొక దే/ శమున/ కొందరు/ వెలికి తోసిరి/ /కులము లేదట ఒక్క వేటున / పసరములు హింసించు వారికి/ కులము కలదట నరుల వ్రేచెడి/ క్రూర కర్ములకున్/ మలిన దేహులు మాలలనుచును/ మలిన చిత్తుల కధిక కులముల/ నెలవొసంగిన వర్ణ ధర్మమ/ ధర్మంబె!/ మంచి చెడ్డలు మనుజులందున/ యెంచి చూడగ రెండె కులములు/ మంచి యన్నది మాలయైతే/ మాల నే నగుదున్ అని ప్రకటించాడు. దళితులపై అత్యాచారాలు నిరంతర సమస్యగా వున్న దేశంలో-నూట పదిహేనేళ్ల కిందట ఇలాంటి మాటలనడానికి ఎంత సాహసం కావాలి? అందుకే ఆయన ఎప్పుడూ గుర్తుకు వస్తారు. పదేళ్ల కిందట నరేంద్ర మోడీ అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో మట్టి తీసుకువచ్చిన సందర్భంలో 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ పంక్తులు అందరూ తలుచుకున్నారంటే ఆయన ముద్ర ఎంత సజీవంగా వుందో తెలుస్తుంది. విశ్వగురువు వంటి పెద్ద పెద్ద కితాబులు విన్నప్పడల్లా వట్టిమాటలు కట్టిపెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టవోయ్ అనే చురక తగులుతుంది. అభినవ అగ్నిహోత్రావధాన్లను, గ్లోబల్ గిరీశాలను కట్టడి చేయాలంటే మందగించక ముందుకడుగు వేయాల్సిందే తప్ప వినాయకుడిలో ప్లాస్టిక్ సర్జరీని చూసే వెనక చూపు పనికి రాదంటుంది. వలస భావజాలం నుంచి బయటికి రావడమంటే నూతన చైతన్యంతో ముందుకు పోవడం తప్ప వలస పాలన కన్నా ముందున్న సనాతనత్వం కేసి పరుగులు పెట్టడం కాదనీ%ౌ%'వెనక చూపిన కార్యం లేదని, మందగించక ముందుకడుగేయాలని' పిలుస్తున్నది. మతాల వారీ మంటలు పెట్టే కుటిల శక్తుల కుట్రలు వమ్ము చేస్తూ చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడువ వలెనోరు అంటుంది. మంచి గతమున కొంచెమేనోరు అన్న మాట గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్ అన్న మహాభారత భావనకు పూర్తి విరుద్ధమైన యుగ సందేశం. గురజాడ భావాలకు, సంస్కరణలకూ ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగిందంటే అందుకు దేశంలో వచ్చిన రాజకీయ సామాజిక దుష్పరిణామాలు ప్రధాన కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన చాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా ఊపిరి పోసుకుంటున్నాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్ల లోంచే పుట్టుకొస్తున్నారు.

### పునరుద్ధరణా, పునర్వికాసమా?

జాతీయోద్యమంలోనూ ఒక భాగం పునరుద్ధరణ వాదం వైపు చూస్తున్న తరుణంలో దాన్నుంచి విడగొట్టుకున్న ఆధునికత ఇది. గురజాడ ఎలాంటి శషభిషలు లేకుండా చాందసాన్ని తిరస్కరించాడు. వ్యావహారిక భాషా వాదంలో ఆయన సూటిగానే బ్రాహ్మణీయ భావజాలాన్ని ఛేదించవలసిన అవసరం చెప్పాడు. ఆ వాదానికి అంతటి వ్యతిరేకత తెలిపిన వారంతా మౌలికంగా సనాతన భావజాలం నుంచి బయటపడని వారే. ఎందుకంటే మొదట్లో వ్యవహార భాషను ఆమోదించని కందుకూరి వీరేశలింగం, తాపీ ధర్మారావు వంటి వారు ఉత్తరోత్తరా వ్యావహారిక భాషా వాదులైనారు. కాని కొందరు ఇప్పటికీ దాన్ని వదిలిపెట్టలేక పోతున్నారు. ప్రజా కవుల ప్రజా కళల మాట అటుంచి సినిమాల్లో కూడా ఆత్రేయ తదితరుల సులభశైలిని వదలిపెట్టి సంస్కృత పద గుంఫనం పున: ప్రవేశపెట్టడం, ఉద్వేగం తీసుకురావాలంటే సంస్కృత శ్లోకాలను ఆలపించడం చూస్తున్నదే. గురజాడ పేరిట పురస్కారాలను పురాణ ప్రవచనకర్తలకు ఇవ్వడం కూడా మనం చూశాం. చాందసత్వంపై పిడుగులు కురిపించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని కేవలం హాస్యప్రధానంగా మార్చి, ఆయన అపహాస్యం కోసం సృష్టించిన గిరీశాన్నే నాయకుడిని కేసిన కుతంత్రం కూడా విస్మరించకూడదు. సనాతన ఆచారాల ప్రకారం గురు శిష్య పరంపరలు ఎలా వుండాలో..ఎవరు స్నానం ఎన్నిసార్లు చేయాలో, స్త్రీలు ఎలా అస్వతంత్రులుగా భయభక్తులతో మెలగాలో రోజూ ఏకరువు పెట్టే పెద్దమనుషులను విద్యార్థులకు సలహాదారులుగా నియమించడం కూడా చూస్తున్నాం. ఇలాంటి తరుణంలో తన కాలాన్ని మించిన దార్శనికతను ప్రదర్శించిన గురజాడ నిజమైన విజనరీ అని గుర్తించాల్సి వుంటుంది. నరుల చెమటను తడిసి మూలం ధనం పంటలు పండవలెనోరు అంటూ కార్మిక కర్షకుల శ్రమను చూశాడు గురజాడ. అటు కార్మికుల పనిగంటలు పెంచుతూ ఇటు రైతుల పంటలనూ కొల్లగొడుతూ కార్పొరేట్లకు కట్టబెట్టడం నేటి పాలకుల వ్యూహం. సంపదను శ్రమజీవులు సృష్టిస్తారు గానీ వట్టిమాటలతో కాదు, ఆ సంపదను మరెవరి దోపిడీకో కట్టబెడితే ప్రజలకు ఎలా లభిస్తుందని విశాఖ ఉక్కు ప్రశ్నిస్తున్నప్పుడు మనకు గురజాడే కనిపిస్తారు.

### ప్రజల భాష కోసం

వలస పాలన కాలంలో తెలుగు వికాసం కోసం, అందునా ప్రజల భాష కోసం పోరాడిన యోధులు గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి. ఇంగ్లీషు భాషలో వచ్చిన నూతన విజ్ఞానాన్ని ఆహ్వానిస్తూనే సామాన్య ప్రజలకు తెలిసే తెలుగు కావాలని కోరుకున్నారు. ఆ నాటి చాలా మంది పండితులకు సంస్కృతం తప్ప తెలుగు నుడికారం తెలియదు. కింది కులాలు చదువుకోరాదని శాసించిన ఫలితంగానే సంస్కృతంలో బోధన జరిగిందనీ, గ్రాంథికం నడిచిందనీ ఆయన స్పష్టం చేశాడు. కేవలం కొన్ని వర్గాలు మాత్రమే చదువుకునే రోజుల మొదట్లో సంస్కృతం వల్ల, తర్వాత ఇంగ్లీషు వల్ల విద్య అందరికీ అందకుండా పోయింది. కనుకనే ప్రజల భాషగా తెలుగును పెంపొందించుకోవలసిన అగత్యమేర్పడింది. నాటి నిజాం రాజ్యంలో ఈ రెంటికీ తోడు ఉర్దూ భాషాధిపత్యం. ఇవన్నీ ప్రభావం చూపించాయి. ఆనాటికి తెలుగువారికి ఒక మహానగరం లేనందువల్లనే సమగ్రమైన వ్యావహారిక భాష పెంపొందలేదని గురజాడ మద్రాసును ఉదాహరణగా తీసుకుని విశ్లేషించి చెప్పారు. ఇప్పుడు మనం విద్యలో మీడియాలో తెలుగును ఉపయోగించుతున్నామంటే గురజాడ గిడుగు పాత్ర కీలకమైంది. అది కూడా చాలా కాలం పట్టింది. 1960ల వరకూ విశ్వవిద్యాలయాలు కూడా వ్యవహారిక గ్రాంథిక భాషలో వుంటేనే పరిశోధనలు ఆమోదించేవి కావు. 1970లలో గాని తెలుగు మీడియంలో ఉన్నత స్థాయి బోధన రాలేదు. తర్వాత ఒకటి రెండు దశాబ్దాలు గడిచాయో లేదో ప్రపంచీకరణ దెబ్బతో పూర్తిగా ఇంగ్లీషు మీడియం కమ్మేసింది. ఇంగ్లీషు వద్దని ఎవరూ చెప్పరు గానీ మాతృభాషలో ప్రాథమిక విద్య నేర్పితే పసిపిల్లలకు తేలిగ్గా పట్టుపడుతుందనేది విద్యావేత్తలు, భాషావేత్తలు కూడా నిరూపించిన సత్యం. కనీసం రెండు మీడియంలు వుండాలి. అయితే గత, ప్రస్తుత ప్రభుత్వాలు అధికారికంగానే తెలుగులో బోధనను అటకెక్కించాయి. ఇంగ్లీషు మీడియం విప్లవాత్మకమైనట్టు భ్రమపెట్టాయి. మొదటి కవిత, నాటకం ఇంగ్లీషులోనే రాసిన గురజాడకు తెలుగు సెంటిమెంటేమీ కాదు, కానీ రాజకీయాల్లో వయోజన ఓటింగు హక్కులాగే వచ్చిన భాషలో చదువుకోవడం ప్రజల హక్కు. తర్వాత వారు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. ప్రజాస్వామ్యం పరిపూర్ణం కావాలంటే భాషా సాహిత్యాల్లోనూ ప్రజాస్వామీకరణ జరగాలని గురజాడ చెప్పాడు. ఈ రెంటికీ వున్న అవినాభావ సంబంధం ఆయన గుర్తించారు. ఇప్పుడు తెలుగు భాష పేరిట చాలా హడావుడి చేసేవారు విద్యారంగంలో వాస్తవ సమస్యలను గుర్తించడమో లేక శాస్త్రీయ విద్యా విధానం రూపొందించడమో చేయరు. కేవలం ఉపన్యాసాలతో సరిపెడుతుంటారు.

# డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి:

మొదటి పేజీ తరువాయి

: దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని దుయ్యబట్టారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు . సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మీడియాతో మాట్లాడారు."ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి" అని మోదీ సూచించారు.

పోలీసులపై ప్రజాభిప్రాయాన్ని మార్చాల్సిన అవసరం ఉంది: మోదీ

"గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

నల్లమాడు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ. 1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం.

"మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం. చేసి చూపుతున్నాం.

ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం.

అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారు"అని చంద్రబాబు తెలిపారు.

## దిత్వా తుపాను ఎఫెక్ట్..
### మూడ్రోజులపాటు ఏపీలో వర్షాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ తుపాను గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో నైరుతి బంగాళాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మీదుగా కదులుతోందన్నారు. దిత్వా తుపాను చెన్నైకి 50 కి.మీ, పుదుచ్చేరికి 130 కి.మీ, నెల్లూరుకి 200 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీనివల్ల రాబోయే మూడ్రోజులు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు.

## పర్యాటకులకు గుడ్ న్యూస్..
### విశాఖ కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: సుమారు రూ.7 కోట్ల నిధులతో విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు."ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశాం. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం" అని తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. జర్మనీ నుంచి దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతుంటే ఎస్‌ఈసీ ఏం చేస్తోందని నిలదీశారు. శంకుస్థాపన చేసే ప్రాజెక్టులు, రోడ్లు గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడవా?అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం వెంటనే సమీక్షించి సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ శాఖపై మాట్లాడుతూ.. 'విద్యుత్ శాఖను మొత్తం ఏపీ అధికారులతో నింపుతున్నారు. కీలకమైన బాధ్యతల్లో ఆంధ్ర అధికారులను నియమిస్తున్నారు. ప్రభుత్వాన్ని తెలంగాణ వారు నడుపుతున్నారా? వెనకుండి ఏపీ వాళ్లు నడుపుతున్నారా? ఏపీ అధికారులు, అవినీతితో రాష్ట్ర విద్యుత్ రంగం అస్తవ్యస్థమవుతోంది. తక్కువ ధరకే ఎన్టీపీసీ విద్యుత్ ఇస్తుంటే.. కొత్త ప్లాంటు ఎందుకు? కమీషన్ల కోసమే కొత్త పవర్‌ప్లాంట్లు చేపడుతున్నారు. ఈ విషయంలో చర్చ పెడితే ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాం. కొత్తగా చేపట్టే మూడు ప్లాంట్లకు రూ.45వేల కోట్లు అవుతుంది. పైసా ఖర్చు లేకుండా ఎన్టీపీసీ విద్యుత్ ఇస్తుంటే.. ఇన్ని వేల కోట్లు ఎందుకు?"అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## డ్రామా అంటే అది:

మొదటి పేజీ తరువాయి

చట్టసభల్లో డ్రామాలొద్దని, టిప్స్ ఇస్తానంటూ ప్రధాని మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), దిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.

"ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలు. వాటిని చర్చిద్దాం. ఈ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? వాటి గురించి మాట్లాడటమేమీ డ్రామా కాదు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే" అని మోదీ విమర్శలకు ప్రియాంక (%ూతీఱఖఝఅఝ +ఖఅనష్ట్రఱ%) బదులిచ్చారు. ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు.

డ్రామాలొద్దు.. టిప్స్ ఇస్తా రండి: విపక్షాలకు మోదీ చురకలు

సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ (%ూవీ వీశీసఱ%) మీడియా మాట్లాడారు. ఆ సందర్భంగా విపక్షాలకు చురకలు పెట్టారు. "కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. చట్టసభల్లో డ్రామాలు వద్దు. సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ఎద్దేవా చేశారు.

## దూసుకెళ్తోన్న బుల్..
### కొత్త రికార్డుల్లో సూచీలు

మొదటి పేజీ తరువాయి

నిఫ్టీలో ఎస్‌బీఐ, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ రాణిస్తుండగా.. టెక్ మహీంద్రా, టాటా కన్జూమర్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ ఒత్తిడికి గురవుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ తొలిసారి 60వేల మార్క్ దాటింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.46 వద్ద కొనసాగుతోంది.రెండో త్రైమాసిక జీడీపీ గణాంకాలు అంచనాలను మించి వెలువడడం, ఈనెల 5న వెల్లడయ్యే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్షలో 'రేట్ల కోత జరగొచ్చనే అంచనాలు' దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.13శాతం లాభంతో ట్రేడ్ అవుతోంది. జపాన్ నిక్కీ 1.3శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.66శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.23శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నాస్‌డాక్ 0.65శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.54శాతం, డోజోన్స్ 0.61శాతం మేర పెరిగాయి.

## లీజు భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు.

"భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లాలో వర్షాలు..
### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్న

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం: దిత్వా తుపాను ప్రభావంతో తెల్లవారుజాము నుంచి శ్రీకాకుళం జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, ఎల్ఎన్‌పేట, హిందూపురం, జి.సిగడాం మండలాల్లో తేలికపాటి జల్లులు పడుతున్నాయి. కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం రాశులు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దిత్వా తుపాను దృష్ట్యా అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులపై దేశవ్యాప్తంగా సీబీఐ విచారణ.. తెలంగాణ సహా రాష్ట్రాలకు సుప్రీంనోటీసులు

మేకార్తి దినపత్రిక,
దేశంలో పెరిగిపోతున్న డిజిటల్ అరెస్టుల మోసాలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ అరెస్టు మోసాలపై దేశవ్యాప్తంగా సీబీఐ విచారణకు సుప్రీంకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీబీఐ విచారణకు అవసరమైన అనుమతి, సమాచారం ఇచ్చి సహకరించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించింది. తమ వద్ద నమోదైన ఎఫ్ఎఆర్ వివరాలు సీబీఐకి అందిచాలని తెలిపింది. డిజిటల్ అరెస్టుల అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా విచారిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పిల్ పై ఇవాళ విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి నేతృత్వంలోని బెంచ్ డిజిటల్ అరెస్ట్ మోసాలపై దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. ఆ పని ఎందుకు చేయడం లేదు ఆర్బీఐ కి నోటీసులు: రాష్ట్రాలతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్




ఇండియాకు సైతం నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు ఈ సందర్భంగా కీలక ప్రశ్నలు సంధించింది. సైబర్ మోసాలకు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంలో ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీని ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జోక్యం చేసుకుని వివరాలు అందించాలని, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సహకరించడంతో పాటు మోసం చేయడంలో సహకారం పౌరులను అందించిన బ్యాంకు అధికారులను సైతం గుర్తించాలని సీబీఐకి సూచించింది. దుర్వినియోగం అరికట్టేందుకు ఒక వ్యక్తికి అనేక సిమ్ లు కేటాయించకుండా టెలికాం ఆపరేటర్లు ఆదేశాలు ఇవ్వాలని టెలికాం మంత్రిత్వ శాఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆన్ లైన్ ఫ్రాడ్స్ అడ్డుకునేదుకు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. దీనిపై కేంద్ర హెూం, టెలికాం, ఆర్థిక సహా పలు శాఖళ స్పందన తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ ను ఆదేశించింది. ఇక విదేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడుతున్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్ పోల్ సాయం తీసుకోవాలని సీబీఐకి సూచించింది. ప్రజలను మోసం చేసే ఖాతాలను ఫ్రీజ్ చేసేలా సీబీఐతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పోలీసు దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ ఇవ్వాలని సూచించింది.తెలంగాణలో సీబీఐకి నో ఎంట్రీ తెలంగాణ రాష్ట్రంలో నేరుగా సీబీఐ వచ్చి దర్యాప్తు చేపట్టేందుకు ఇక్కడ అనుమతి లేదు. సీబీఐ ఎంట్రీ కోసం జనరల్ కన్సెంట్ ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దాంతో సీబీఐ రాష్ట్రంలో అడుగుపెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పని చేసింది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాళేశ్వరంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సీబీఐని కోరింది. తాజాగా డిజిటల్ అరెస్టుల విషయంలో తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది..

# హుండీ దొంగను దోచిన గజదొంగలు దొరికినట్లేనా ?

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 02 ప్రతినిధి
శ్రీవారి పరకామణిలో చోరీకి పాల్పడిన దొంగను దోచిన గజదొంగల వ్యవహారం కోర్టుకు చేరనుంది. పరకామణి వ్యవహారంపై హైకోర్టు గతంలో సీరియస్ అయింది. విచారణ జరిపి డిసెంబర్ రెండో తేదీలోపు నివేదిక సమర్పించాలని సీఐడీని ఆదేశించింది. సీఐడీ ఇప్పటికి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపింది. పూర్తి అయిందా లేక ఇంకా గడువు కోరుతారా లేదా అన్న విషయం పక్కన పెడితే.. నివేదికను మంగళవారం హైకోర్టుకు సమర్పించనుంది సీఐడీ. సీఐడీ ఏం తేల్చిందన్నదే ఇప్పుడు కీలకం.

### పరకామణి చోరీ కేసు ఓ గూడుపుఠాణి

శ్రీవారి పరకామణి నుంచి డాలర్లను దొంగతనం చేస్తూ దొరికిన రవికుమార్ పై సతీష్ అనే విజిలెన్స్ అధికారి కేసు పెట్టారు. తర్వాత అతనితో టీటీడీ పెద్దలు రాజీ చేసుకున్నారు. అతని దగ్గర ఉన్న కొన్ని ఆస్తుల్ని టీటీడీ రాసిచ్చేలా చేసి రాజీ చేశారు. దీన్ని ఫిర్యాదు దారు అయిన సతీష్ తోనే పూర్తి చేశారు. ఆ సతీష్ అనుమానాస్పద స్థితిలో చనిపోయాడు. కానీ అసలు ఎందుకిలా చేయాల్సి వచ్చిందో ఆయన రెండు, మూడు సార్లు విచారణకు హాజరైనప్పుడు చెప్పారు. రవికుమార్ కు ఉన్న వందల కోట్ల ఆస్తులు ఆ సమయంలోనే చేతులు మారినట్లుగా గుర్తించారు.

### హుండీలోనేనా ఇంకా ఏమైనా దొంగతనం చేశారా?

రవికుమార్ పరకామణిలో చోరీ చేస్తే వందల కోట్ల ఆస్తులు సంపాదించలేరు. కానీ ఆయన సంపాదించారు. వాటిని ఈ దొంగతనం బయటపడిన తర్వాత తమ పేరుపై మార్చుకున్నారు కొంత మంది. అసలు రవికుమార్ చేసిన దొంగతనాలు పరకామణిలోనేనా.. ఇంకా ఉన్నాయా.. ఎంత మేర ఇలా దొంగతనం చేశాడని సీఐడీ రిపోర్టులో తేలిపోయే అవకాశం ఉంది. అలాగే ఆ దొంగ వద్ద ఆస్తులు రాయించుకున్న



గజదొంగలెవరో కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సీఐడీ ఈ కేసులో అందర్నీ ప్రశ్నించింది. టీటీడీ చైర్మన్లుగా పని చేసిన సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను కూడా ప్రశ్నించింది. తేలు కుట్టిన దొంగల్లా కొంత మంది వ్యవహరించిన తీరు కూడా హాట్ టాపిక్ అయింది.

### సీఐడీ నివేదిక సమర్పణ తర్వాత అసలు సంచలనం

సీఐడీ ఈ కేసులో నివేదిక సమర్పించిన తర్వాత చాలా విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో రాజీ చేయడం అనేది చాలా పెద్ద స్థాయిలో జరిగిన వ్యవహారం. ఎవరు చేశారు..ఎందుకు చేశారన్నది తేలిపోనుంది. ఆ వివరాలన్నీ వెలుగులోకి వచ్చిన తర్వాత..దేవుడ్ని దోచుకున్న వారెవరు.. ఆ దొంగను దోచుకున్న గజదొంగలెవరు అన్నది ప్రజలకు స్పష్టత వస్తుంది.

# రేపటి నుండి ఎన్నికల నామినేషన్ ప్రారంభం






**– 6 కేంద్రాల్లో నామినేషన్ లు స్వీకరణ ఎంపీడీఓ లచ్చాలు**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్. 02 ముస్తాబాద్
మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ముస్తాబాద్ మండల లము లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీఓ లచ్చాలు తెలిపారు. ముస్తాబాద్ మండల వ్యాప్తంగా సర్పంచ్, వార్డు సభ్యుల నుండి నామినేషన్ల స్వీకరణకు 6 కేంద్రాలు సిద్ధం చేశామని అన్నారు. ఆయా పంచాయితీ కార్యాలయాల్లో అభ్యర్థుల నుండి నామినేషన్ స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. 5వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. మొదటి క్లస్టర్ గూడెం గ్రామం లో గూడెం, అవునూర్, తూర్కపల్లి రామలక్ష్మణ పల్లి, రెండొవ క్లస్టర్ నామపూర్ లో నామపూర్, గోపాలపల్లి, రాంరెడ్డి పల్లి, కొండాపూర్, మూడోవ క్లస్టర్ చీకోడ్ లో చీకోడ్, చిప్పల పల్లి, మొఱ్ఱయి పల్లి, నాలుగోవ క్లస్టర్ ముస్తాబాద్ లో ముస్తాబాద్, మోహిని కుంట, మద్దికుంట, ఐదోవ క్లస్టర్ బంధానకల్ లో బంధానకల్, వేంకట్రావు పల్లి, తెర్లుమద్ది, మొఱ్ఱపూర్, ఆరోవ క్లస్టర్ గా పోతుగల్ లో పోతుగల్, సేవాలాల్ తండా, గన్నేవారి పల్లి, గూడూరు,గ్రామాలు ఆయా పంచాయితీ కార్యాలయాల్లో అభ్యర్థుల నుండి నామినేషన్ స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.బుధవారం ఉదయం 10.30 నిమిషాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుందని,సాయంత్రం 5గంటలకు పూర్తి అవుతుంది అని తెలిపారు. అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే స్వీకరణ కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలను నిలపాలని, సూచించారు.నామినేషన్ కేంద్రం వద్ద వంద మీటర్ల పాటు నిషేధాజ్ఞలు అమలవుతాయన్నారు. నామినేషన్ ప్రక్రియ నాటి నుంచి45రోజుల లోపు అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు

# బేతేలు ప్రార్థన మందిరం 7వ వార్షికోత్సవం. మరియు కోతకాలపు పండుగ.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
కొండపాక మండలంతిమ్మారెడ్డి పల్లి బేతేలు ప్రార్ధన మందిరంలో స్థానిక దైవ సేవకులు పీటర్ ఆధ్వర్యంలో కోతకాలపు పండుగ మరియు బేతేలు ప్రార్ధన మందిరం 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దైవ సేవకులు సామ్యూల్ విచ్చేయడం జరిగినది. సామ్యూల్ మాట్లాడుతూ కోత కాలపు పండుగ అంటే కోత పూర్తయిన తర్వాత జరుపుకునే పండుగ. ఇది ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ రైతులు కృషిని గౌరవించే వేడుక అని శామ్యూల్ అన్నారు. ఈ సందర్భంగా బేతేలు ప్రార్ధన మందిరం వారు దైవ సేవకులకు మరియు సంఘ పెద్దలకు పూల మాలలతో సత్కరించడం జరిగినది. బేతేలు ప్రార్ధన మందిరం స్థల దాత ఏర్పుల ఇందిరా సామ్యూల్ దంపతులు పీటర్ దంపతులకు దుస్తులు అందించడం జరిగినది. దైవ సేవకులకు మరియు సంఘ పెద్దలకు శాలువాతో సన్మానించినారు. వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ఆనందం, టి .ఆనందం, జి. రాజు, జయరాజు, దయాకర్, భాస్కర్, జయరాజు, సంఘ నాయకులు, స్త్రీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ గా ఎన్నుకోబడే వ్యక్తి ఊరు కోసం ఆలోచించే వాళ్ళై ఉండాలి.

**– ఊరి ప్రజల సమస్యల కొరకు పోరాడేవాడై ఉండాలి.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఈరోజు నా దగ్గర డబ్బులు ఉన్నాయి నేను డబ్బు పెట్టి ఎలాగైనా గెలవగలుగుతా అనే వాళ్ళు ఈరోజుల్లో చాలామందే ఉన్నారు వాళ్లు ఎలాగూ ఉంటారు కనీసం మనమైనా మారాలి.?ఈరోజు లక్షల లక్షలు ఖర్చు పెట్టేనావాళ్ళు రేపు సంపాదించుకోవడానికి ఆలోచిస్తారు రేపు నీకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నువ్వు ఏమి అడగలేవు నువ్వు అడిగిన వాళ్ళు ఏమి చేయలేరు ఎందుకో నీకు తెలుసు.?ఒక్కసారి ఊరు ప్రజలందరూ ఆలోచించుకోండి వాళ్ళు ఇచ్చే నోట్లు మనం చూడనివి కాదు వాలి ఇచ్చే బీర్లు కోటర్లు మనం తాగనివి కాదు మనకోసంఆలోచించేవాళ్ళని ఎంచుకుందాంమన ఊరికోసం పనిచేసేవాళ్ళనిగెలిపించుకుందాం.?వర్షాలు వచ్చినప్పుడు రోడ్లువరదలు వచ్చినప్పుడు మోరీలుఆపద వచ్చినప్పుడు కులం మతం చూడకుండా మన పక్కన నిలబడే నాయకున్ని ఎంచుకుందాం.

# ఖాళీ అవుతున్న ఉమ్మడి మానాల (దేగావత్ తండా)బిఆర్ఎస్ పార్టీ

**– కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు**
**– బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక**
**– కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా (ఉమ్మడి మానాల పరిధిలో) బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కుసునోత్ బీరయ్య,గుగులోత్ బాలు,బిక్యా,రాజు,లక్క,తిరుపతి,,భీమ,గ జన్ లాల్,ప్రభాస్,పవన్,తిరుపతి,విజయ్ లతో పాటు సుమారు 30 మంది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి%శీ%దన్నారు..ఉమ్మడి మానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.

# పదివేల రూపాయలు అందజేసిన తిగుళ్ల నాగరాజు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో చెట్టే అయ్యాలం కుమారుడు చెట్టే భాస్కర్ భార్య కావ్య వీరికి ముగ్గరు ఆడపిల్లలు (పెద్ద కూతురు ప్రణవి 10 సంవత్సరాలు)( 2 కూతురు కృత్తిక 8 సంవత్సరాలు) (3 కూతురు హర్షిని ఆరు సంవత్సరాలు) ఈ కుటుంబంలో 6 మందికి సిలిండర్ పెల్లి శరీరం కాలిపోయి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . ఇంద్రమ్మ నగర్ రసూల్పుర కురుమ సంఘం అధ్యక్షులు తిగుళ్ల నాగరాజు ఈ కుటుంబాన్ని పరామర్శించి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.



# రెండు వేర్వేరు చోట్ల గంజాయి పట్టివేత

- నలుగురిపై కేసు నమోదు
- ఇద్దరి మహిళల అరెస్ట్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 02 హైదరాబాద్



నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మంగూరు బస్తీలో ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది 1.2 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఒరిస్సా ప్రాంతానికి చెందిన కాంబ్లె పరిమల, ఎస్ బసంతిలను అరెస్టు చేశారు. సాకేత్ బాబు, కాంబ్లె మురళీలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను గంజాయిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.షేర్‌లింగంపల్లిలో 710 గ్రాముల గంజాయి పట్టివేత..షేర్‌లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో మంగ్లీ నరేష్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా ఎస్టీఎఫ్ సీ టీమ్ ఎస్సై మంజు సిబ్బంది పట్టుకున్నారు. నిందితుడి వద్ద 710 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని గంజాయిని షేర్ లింగంపల్లి స్టేషన్‌లో అప్పగించారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ సొమ్ముతో ముంబైలో బంగారం.. సిట్ విచారణలో గుట్టు విప్పిన నిందితుడు అనిల్ చోఖ్రా

- సిట్ విచారణలో కీలక విషయాలు వెల్లడి
- ముడుపుల సొమ్మును ముంబైలో బంగారం, నగదుగా మార్చినట్టు నిందితుడి అంగీకారం
- షెల్ కంపెనీల ద్వారా రూ.78 కోట్లు దారి మళ్లించినట్లు వెల్లడి
- దుబాయ్ లింకులతో నల్లధనాన్ని వైట్‌గా మార్చినట్లు తెలిపిన అనిల్ చోఖ్రా

మేకార్తి దినపత్రిక,

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు చెబుతున్న మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక రహస్యాలు బయటపడుతున్నాయి. ఈ కేసులో ఏ-49వ నిందితుడిగా ఉన్న ముంబైకి చెందిన అనిల్ చోఖ్రా, సిట్ విచారణలో ముడుపుల సొమ్మును ఎలా దారి మళ్లించిందీ వివరించినట్లు తెలుస్తోంది. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి (ఏ-1)కి చెందిన బినామీ డిస్టిలరీల నుంచి వచ్చిన రూ.78 కోట్లను షెల్ కంపెనీల ద్వారా బంగారం, నగదు రూపంలోకి మార్చినట్లు చోఖ్రా అంగీకరించినట్టు సమాచారం.సిట్ విచారణలో చోఖ్రా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఊరూపేరూ లేని వ్యక్తుల ఆధార్, పాన్ కార్డులు సేకరించి ముంబైలో 30కి పైగా షెల్ కంపెనీలను సృష్టించారు.



ఆదాన్, లీలా, ఎస్‌పీవై ఆగ్రోస్ వంటి డిస్టిలరీల నుంచి వచ్చిన డబ్బును ఈ కంపెనీల ఖాతాల్లోకి మళ్లించారు. ఆ తర్వాత ముంబైలోని చాముండ బులియన్స్ యజమాని చేతన్ కుమార్, ఇతర గోల్డ్ డీలర్ల సిండికేట్ ద్వారా ఆ సొమ్ముతో బంగారం కొనుగోలు చేశారు. చివరిగా, దుబాయ్‌లో ఉన్న చేతన్ కుమార్ తండ్రికి సంబంధించిన ఆర్థిక నెట్‌వర్క్‌ను ఉపయోగించి మొత్తం నల్లధనాన్ని వైట్‌గా మార్చినట్లు చోఖ్రా వివరించినట్లు తెలిసింది.

# జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం, వరల్డ్ కంప్యూటర్ లిట్రసి డే, మరియు వరల్డ్ ఎయిడ్స్ డే పై అవగాహన కార్యక్రమం.

మేకార్తీ దినపత్రిక డిసెంబర్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 02-12 -2025న డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ. ఎం ప్రభాకర్ అధ్యక్షతన జాతీయ కాలుష్య-నియంత్రణ దినోత్సవంను రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి వాణి,వరల్డ్ కంప్యూటర్ లిట్రసి డే, శ్రీ కృష్ణ ప్రసాద్, వరల్డ్ ఎయిడ్స్ డే పై అవగాహన కార్యక్రమాన్ని జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కేవీ బిక్షమయ్య ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ గారు ప్రసంగిస్తూ వాతావరణంలో ఉన్న కాలుష్యాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి కాలుష్య రహిత భారతదేశాన్ని నిర్మించాలని, అదేవిధంగా ఈ కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ఎయిడ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించుటలో ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని హితవు పలికారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్. పిఓ ధర్మపురి, టాస్క్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్, లైబ్రరీ కన్వీనర్ డాక్టర్ శ్రీ ఆదివిష్ణు, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, మహేష్, జగన్నాథం, దీపిక, రమ్య, భార్గవి, శంకర్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్టీసీకి బకాయి 2,072 కోట్లు వెంటనే విడుదల చేయాలి: టి జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్

మేకార్తి దినపత్రిక , హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ, ఆర్టీసీని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోందని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు ఎస్. బాబు, ఈదురు వెంకన్న ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ఆర్టీసీలో రెండు సంవత్సరాలుగా అమలు అవుతున్నప్పటికీ, జీరో టికెట్ ప్రయాణాలకు గాను ప్రతి నెల 350 కోట్లు చెల్లిస్తామని ఇచ్చిన హామీ కాగితాలపైనే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విడుదల చేయాల్సిన 2,072 కోట్ల రూపాయలను ప్రభుత్వం నిలిపివేయడంతో, ఇప్పటికే అప్పుల భారంతో కష్టాల్లో ఉన్న ఆర్టీసీ మరింత ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటోందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 2017 వేతన సవరణ బకాయిలు, 2021 మరియు 2025 వేతన సవరణల అమలు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాయిదాపడుతున్నాయన్నారు. సంస్థకు మొత్తం 8,700 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 6,620 కోట్లు మాత్రమే ఇచ్చి, 'మొత్తం చెల్లించాం' అని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.మహాలక్ష్మి పథకం అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టమైందని, ఈ పథకం వల్ల పెరిగిన సేవల కోసం అవసరమైన కొత్త బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకం, సర్వీస్ మెయింటెనెన్స్ వంటి కీలక అంశాలను అసలు పట్టించుకోవడం లేదని యూనియన్ నాయకులు తెలిపారు. అదేవిధంగా, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు కో-ఆపరేటివ్ సొసైటీలో పొదుపు చేసిన నిధుల వడ్డీలు 15 నెలలుగా చెల్లించకపోవడం వల్ల వారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీపై చూపుతున్న సవతి ప్రేమను వీడి, బకాయి ఉన్న 2,072 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి, సంస్థను ఆర్థికంగా గాడిన పెట్టాలని, ఇచ్చిన హామీలను గౌరవించాలని యూనియన్ డిమాండ్ చేసింది.

# పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 02 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి





గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీ పీ టీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు.శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది.

- కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి: మార్కెట్ చైర్మన్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గ ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశీస్సుల తో జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తాండ్ర శ్యామల ప్రవీణ్‌లి నామినేషన్ వేసే సందర్భంలో గ్రామంలో ఉన్న బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపి.అనంతరం నాయకులు మాట్లాడుతూ జనగామ లో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది.అదేవిధంగా గ్రామాలు అభివృద్ధి లో ముందుకు పోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిలను గెలిపించండి అని ప్రజలను కోరారు.అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అందరి సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్,సీనియర్ నాయకులు డా. కరుణాకర్ రాజు,చెంచారపు కరుణాకర్ రెడ్డి, బాల్నే సుధాకర్,బత్తుల లక్ష్మీనారాయణ, కంసాని భాస్కర్ రెడ్డి, చాట్ల రవీందర్,గద్ద లక్మణ్,సాదం మధుసూదన్, శివరాత్రి కుమార్, సాదం జంపన్న, బనుక సిద్ధిరాజ్ యాదవ్, సాదం చిన్న,తాండ్ర ప్రశాంత్, యదులు,యాదగిరి,సోనబోయిన సంపత్,పత్తి నరేందర్,తొట్టె నర్సింగ్,




బనుక వీరస్వామి,గద్ద నవీన్, మెదుదూల రాజు,%౦౧% పాషా,అరవింద్,గ్రామ మహిళా కాంగ్రెస్ నేతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఓ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 02 ఇల్లంతకుంట,




గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మంగళవార తనిఖీ చేశారు. ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, పెద్దలింగాపూర్ గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు పరిశీలించారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీఓ శశికళ సిబ్బంది ఉన్నారు.

# డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్?

మేకార్తి దినపత్రిక,

హైదరాబాద్: సాధారణంగా క్యాలెండర్ లో నెల మారిందంటే.. ఎన్నో కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తుంటాయి. ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించి.. చాలా మార్పులు వస్తుంటాయి. కొన్నింటి డెడ్‌లైన్స్ ముగుస్తుంటాయి. ఎక్కువగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి ఉంటాయని చెప్పొచ్చు. ఇప్పుడు డిసెంబర్ నెలలో ఏమేం మారనున్నాయో.. ఈ నెలతో ఏం గడువులు ముగియనున్నాయో తెలుసుకుందామా! కొన్ని మార్పులు.. మీ జేబుకు చిల్లుపడేసేవి కూడా ఉండొచ్చు. సాధారణంగానే.. ఒకటో తేదీ వచ్చిందంటే గ్యాస్ ధరలు మారుతుంటాయి. ఇది గుర్తుంచుకోవాలి. ఇంకా ముఖ్యమైన నిర్ణయాల్లో.. పాన్ కార్డు హోల్డర్లు, పెన్షనర్లు, టాక్స్ పేయర్లకు సంబంధించినవి కూడా ఉన్నాయి. ఎస్బీఐ ఎం-క్యాష్ సర్వీసుల్ని నిలిపివేస్తుంది. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు గడువు ముగుస్తుంది. వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఎస్బీఐ ఎం- క్యాష్ సర్వీస్- 2025, నవంబర్ 30 నుంచి ఎస్బీఐ ఎం క్యాష్ సర్వీస్ ఉండదు. అంటే దీని ద్వారా డబ్బు పంపడం, క్లెయిమ్ చేసుకోవడం కుదరదు. ఆన్‌లైన్ఎస్బీఐ, యోనో లైట్ ద్వారా ఎం క్యాష్ సేవల్ని వాడుకోలేరన్న మాట. దీనికి ప్రత్యామ్నాయంగా యూపీఐ, ఐఎంపీఎస్,




ఆర్టీజీఎస్, నెఫ్ట్ వంటి మార్గాలు అందుబాటులో ఉన్నాయి.లైఫ్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ పత్ర- ప్రభుత్వ పెన్షనర్లు.. ఎలాంటి అంతరాయాలు లేకుండా పెన్షన్ అందుకునేందుకు లైఫ్ సర్టిఫికెట్ లేదా జీవన్ ప్రమాణ్ పత్ర సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు డెడ్‌లైన్ 2025, నవంబర్ 30. ఇది బయోమెట్రిక్ ఎనేబుల్డ్ ఆధార్ బేస్డ్ డిజిటల్ సర్టిఫికెట్.నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీంకు మారేందుకు 2025, నవంబర్ 30 డెడ్‌లైన్‌గా ఉంది. డిసెంబర్ నుంచి మారేందుకు కుదరదు. అందుకే మారాలనుకునే సబ్‌స్క్రైబర్లు.. ఆన్‌లైన్‌లో సిస్టమ్ ద్వారా నోడల్ ఆఫీసులో భౌతికంగా దరఖాస్తు సమర్పించడం ద్వారా కూడా మారేందుకు ఛాన్స్ ఉంటుంది.

# ప్రణాళిక ప్రకారం చదివి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ



మేకార్తి దినపత్రిక 02 డిసెంబర్ బోయిన పల్లి
ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య

మేకార్తి దినపత్రిక, హైదరాబాద్
యూనివర్సిటీలోని ఆక్సిజన్ పార్కులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న మైనింగ్ డిపార్ట్మెంట్ బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థి విద్యార్థి హుజూరాబాద్ ప్రాంతానికి చెందినట్లుగా గుర్తించిన పోలీసులు



# నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ జగిత్యాల
జగిత్యాల జిల్లా కథాలపూర్ మండల కేంద్రంలో నూతన శ్రీ సాయి మల్లికార్జున ఫంక్షన్ హాల్ ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన చేర్యాల జూనియర్ కళాశాల విద్యార్థి బృందం.




మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
తెలంగాణ ప్రభుత్వం యువజన సేవలు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో 20 25 -26 వ సంవత్సరానికి జిల్లా యువజన ఉత్సవాలను సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో నిర్వహించిన వివిధ రకాల పోటీ కార్యక్రమాలలో జానపద గేయ పోటీలో స్థానిక చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి బృందం అయిన ఏ.అనిల్ కుమార్ ( ఎంపీసీ ), బి. వెన్నెల ( సీఈసీ ) ఎం. గౌతమి ( సిఇసి ) పి. శ్రీ వాణి ( సీఈసీ) వీరి బృందం ప్రథమ బహుమతి పొందడం జరిగింది. అనిల్ కుమార్ బృందాన్ని కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్. జ్యోతి అధ్యాపక బృందం వారు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని వారి ప్రతిభ అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కళాశాల పేరును ప్రతిభను కనబరిచినందుకు ఇందులో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు అందరూ అభినందనలు తెలిపారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం

- 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పోస్టర్ ఆవిష్కరణ.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపరచడానికి 'సైబర్ అవగాహన కార్యక్రమం' నిర్వహించబడింది. తెలంగాణ షికా గోయల్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని లో 'ఫ్రాడ్ క ఫుల్ స్టాప్' ప్రోగ్రాం ఆవిష్కరించడం జరిగింది. అందులో భాగంగా సైబర్ నేరాల నివారణకు ఉద్దేశించిన 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పోస్టర్‌ను సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శ్రీనివాసు ఆవిష్కరించారు.






**సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శ్రీనివాసు మాట్లాడుతూ :**
నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో, వాటిని ఎలా నివారించవచ్చో ప్రజలకు వివరించారు. ఏ.సి.పి. శ్రీనివాసు కీలక సూచనలు: బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, పాన్ కార్డ్ నంబర్లు మరియు ముఖ్యంగా మొబైల్‌కు వచ్చే ఒ.టి.పి. లను ఎవరితోనూ పంచుకోవద్దు. సోషల్ మీడియా లేదా మెసేజ్‌ల ద్వారా వచ్చే తెలియని లింక్‌లు మరియు యాప్‌లను ఇన్‌స్టాల్ చేయకూడదు. పార్ట్ టైమ్ ఉద్యోగాలు, అధిక లాభాల పేరుతో వచ్చే ఆన్‌లైన్ ప్రకటనలను నమ్మి డబ్బులు చెల్లించకూడదు. మీ వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల్లో లేదా పబ్లిక్ వైఫైలలో ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ మీరు సైబర్ నేరానికి గురైతే, వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలలో సైబర్ నేరాలపై మరింతఅవగాహనపెంచడంలో దోహదపడుతుందని ఏ.సి.పి. శ్రీనివాసు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండాలని కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్న రెడ్డికి ఘన నివాళులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02 హైదరాబాద్
మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ డా. మర్రి చెన్న రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ రాక్ గార్డెన్‌లో ఉన్న వారి సమాధి వద్ద వివిధ రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. పూలమాలలు సమర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కొమురయ్య, మర్రి చెన్న రెడ్డి కుమారులు మర్రి రవీందర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన చెన్న రెడ్డి సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. ప్రజాహిత పాలనలో ఆయన చూపిన దూరదృష్టి, సుస్పష్టమైన సంకల్పాల వల్లే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని నాయకులు భావోద్వేగంగా పేర్కొన్నారు.





# మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్

- సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతిరోజూ

మేకార్తి దినపత్రిక,02 ప్రతినిధి
విద్యాసంస్థలు,మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత నెలలో జిల్లాలో వేధింపులకు పాల్పడిన వారిపై 2 %ఖీ×=%'%о%,02 పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అధికారులు సూచించారు. తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






# ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి.

- టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ.



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02 కరీంనగర్
ఫీడింగ్ మదర్స్ , గర్భిణీలు, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న , రిటైర్మెంట్ దగ్గర ఉన్న వారికి, వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు నుంచి మినహాయించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.
ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , పోలింగ్ బూత్ ల వద్ద ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగ ఉపాధ్యాయుల సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. కొన్ని బూత్ ల వద్ద కరెంట్ తో, నీరు సమయానికి దొరకక , కాలకృత్యాలు తీర్చుకొనుటకు గతం లో ఇబ్బందులు ఎదురు అయ్యాయని ఈ సారి అలాకాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. పోలింగ్ సిబ్బందికి రెమ్యునరేషన్ అన్ని చోట్లా ఒకేలా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇట్లు.. ఎం.ఏ.ఖాద్రీ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు.

# తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు



మేకార్తి దినపత్రిక ,
శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ క్యాడర్లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు, ఐఏఎస్ హోదా కల్పించిందని అది చట్టవిరుద్ధమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వడ్ల శ్రీకాంత్ అనే న్యాయవాది ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో డిసెంబర్ 10వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

# మండల వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, సభలకు పూర్తి నిషేధం శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం: ఎస్ ఐ చిందం గణేష్



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 02 ముస్తాబాద్
ముస్తాబాద్ మండలం లో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడడం నివారించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిసెంబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్%-%1861 నిబంధనలు అమల్లో ఉంటాయని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ముస్తాబాద్ మండల పరిధిలో ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధమని తెలిపారు. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయని, అందరూ తప్పనిసరిగా పాటించాలి" అని హెచ్చరించారు. ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందాలన్నారు. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయని మండల ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్ ఐ తెలిపారు.

# క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం

**– విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి**
**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**– రంగూడలో ఘనంగా ముగిసిన 4వ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు**
**– విజేతలకు సొంత నిధులచే రెండు లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేత**




మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ ఓపెన్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు, డ్రగ్స్, బెట్టింగ్లు, రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని.. పటాన్చెరులో ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియం ఆధునికరించడం జరిగిందని గుర్తు చేశారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను.. క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. క్రీడ పోటీల నిర్వహకురాలు ఇంటూరి రేఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, శ్రీకాంత్, షకీల్, రాధ, రంజన్, వర ప్రసాద్, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో పనస మహేష్ కు పీహెచ్డీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పనస మహేష్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కార్బాక్సమైడ్, సల్ఫోనామైడ్ ఉత్పన్నాల సంశ్లేషణ, లక్షణం, యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మహేష్ క్యాన్సర్ పరిశోధనలో అంతర్లీనంగా ఉన్న కీలక సవాళ్లను, ముఖ్యంగా క్యాన్సర్ రకాలలో దాని సంక్లిష్టత, వైవిధ్యాన్ని పరిష్కరించడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. తేలికపాటి ప్రతిచర్య పరిస్థితులలో వాణిజ్యపరంగా లభించే రసాయనాలను ఉపయోగించి నూతన 1-ఫినైల్ సైక్లోప్రొపేన్ కార్బాక్సమైడ్ ఉత్పన్నాలు, పైరజోల్-4-సల్ఫోనామైడ్ ఉత్పన్నాలను ఉత్పత్తి చేయడానికి లీనియర్ సింథటిక్ వ్యూహాన్ని అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ సమ్మేళనాలను అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి పూర్తిగా వర్గీకరించారన్నారు. సెల్ టైటర్-గ్లో లుమినిసెంట్ ఎబిలిబిలిటీ అస్సేను ఉపయోగించి యూ937 హ్యూమన్ మైలోయిడ్ లుకేమియా కణాలపై వాటి



యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల కోసం సంశ్లేషణ ఉత్పన్నాలను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. మైటోమైసిన్-సి సానుకూల నియంత్రణగా పనిచేస్తోందన్నారు. సమ్మేళనాలు విషపూరితం కాకుండా గణనీయమైన యాంటీప్రొలిఫెరేటివ్ కార్యకలాపాలను ఈ ఫలితాలు చూపించాయని, క్యాన్సర్ సంబంధిత అనువర్తనాలలో మరింత అన్వేషణకు వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ మహేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కారణం చెప్పకుండా పోలీసు వాహనంలో తిప్పడం అప్రజాస్వామికం.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని గద్వాల పోలీసు అధికారులు కారణం చెప్పకుండా మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం (ఎంఎన్ఎస్) వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్ ను పోలీసు వాహనంలో ఎక్కించుకుని తిప్పడాన్ని ఎంఎన్ఎస్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి అశోక్ కుమార్ ఖండించారు. తన అభిమాని వివాహానికి గద్వాల కు వెళ్లిన డాక్టర్ బైరి నరేష్ ను అక్కడి పోలీసు అధికారులు బలవంతంగా పోలీసు వాహనంలో



ఎక్కించుకుని, తన ఆకలిని పట్టించుకోకుండా అయిదు గంటలపాటు రోడ్లపై తిప్పుతూ మానసికంగా హింసించారని విచారం వ్యక్తం చేశారు. తనను ఎక్కడికి తీసుకుపోతున్నారని, నేను ఏం తప్పు చేశానని అడిగినా సమాధానం చెప్పకుండా, బైరి నరేష్ అభిమానులు అడిగినా కూడా కారణం చెప్పకుండా, హైదరాబాద్ కు తీసుకువచ్చి వదిలి పెట్టడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మూఢనమ్మకాలతో ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతున్న సామాన్య ప్రజలను చైతన్యపరచడం తప్పుకాదు కదా అన్నారు. కొందరు రాజకీయ నాయకులు, మత వాదులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. చదువుకున్న విద్యావంతులు, అధికారులు మానవత్వంతో, జ్ఞానవంతంగా ఆలోచించి, సమాజహితం కోరుకునే వారికి చట్టబద్ధంగా అండగా ఉండాలని అశోక్ కుమార్ కోరారు.

# ఉద్యమ అమరుడు కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి

**– కరీంనగర్‌లో ముదిరాజ్ మహాసభ నేతల ఘన నివాళులు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో తొలి అమరవీరుడిగా నిలిచిన స్వర్గీయ పోలీసు కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సందర్భంగా సోమవారం కరీంనగర్ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం జరిగింది. నేతలు కొవ్వొత్తులు వెలిగించి, ఉద్యమ త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ సాధనలో కృష్ణయ్య ముదిరాజ్ చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. యువత ఆయన ఆత్మస్ఫూర్తిని అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కోలకాని నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్, అధ్యయన వేదిక అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్, కోశాధికారి గుంటుక శంకర్ ముదిరాజ్, గరిగే కోటేశ్వర్ ముదిరాజ్, బండారి శ్యామ్ ముదిరాజ్, బండారి పరుశురాం ముదిరాజ్, బుచ్చయ్య ముదిరాజ్, కనకవ్వ ముదిరాజ్, బాలలక్ష్మి ముదిరాజ్, సుధా ముదిరాజ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# గీత పఠనం ఏకాగ్రత పెంపొందిస్తుంది: ప్రిన్సిపల్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని గీతా జయంతి సందర్భంగా జహీరాబాద్ స్రవంతి జూనియర్ కళాశాలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రిన్సిపల్ కృష్ణమాచారి విద్యార్థులకు శ్లోకాలు బోధించి భావార్థం వివరించారు. గీత బోధనలు నైతిక విలువలు, ధైర్యం, ఏకాగ్రత పెంపొందిస్తాయని తెలిపారు. గీత పఠనం మనసుకు ప్రశాంతతనిచ్చి చదువులో ఏకాగ్రతను పెంచుతుందని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మొగుడంపల్లిలో కాంగ్రెస్ వార్డు అభ్యర్థి నామినేషన్ దాఖలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొగుడంపల్లి మండలం 12వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గూడెంపల్లి శేఖమ్మ అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించడం, గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన దుబ్బాక చందు - యశోద దంపతులు, వారితో పాటు మరో 15 కుటుంబాలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
సత్తుపల్లి మండలం సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు%-%యశోద దంపతులు మరియు వారితో పాటు మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య గారు దుబ్బాక చందు యశోద ను సదాశివునిపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటరామయ్య, పర్స కృష్ణ, సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02
గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా గంభిరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి సోమవారం రోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు,



# బాధిత కుటుంబానికి 2 లక్షల50 వేల ఎల్ఓసి

**– అందజేసిన కావలి గోవింద్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02



వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు. పెబ్బేర్ మండల పరిధిలోని శాఖాపూర్ (వై) గ్రామానికి చెందిన బడదల చిన్న రాముడి ఆపరేషన్ కోసం 2 లక్షల 50వేల ఎల్ఓసి పత్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్ చేతుల మీదుగా బాధితుని కుటుంబానికి అందజేశారు,మన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారని ఆయనఅన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుజక్కుల శ్రీను,ఏనుములు మధు,కడుకుంట్ల శ్రవణ్ కుమార్,వాడసాయికుమార్, తెలుగు బిసన్న,జాలివాల రాజు,బలరాం,ఏనుముల మన్యం,మన్యం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు 100 కేజీల బియ్యం అందజేత

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02



చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దిడ్డి ప్రశాంత్ కుటుంబానికి 100 కిలోల బియ్యం సహాయం చేసిన 2010. 2011 పదో తరగతి బ్యాచ్ స్నేహితుడికి సహాయం చేసిన తోటి మిత్రులు ఆపదలో ఉన్న స్నేహితుని ఆదుకునే వాడే స్నేహితుడు ఈ కార్యక్రమంలో కోర్ర మోహన్ భాస్కర్ సురేష్ అఖిల్ శ్రీపాల్ శ్రీను రాకేష్ రాజు నాంపల్లి శ్రీను రాజు బిక్షపతి లెనిన్ ప్రసాద్ కిషోర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ అమరుడు కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి

**– కరీంనగర్‌లో ముదిరాజ్ మహాసభ నేతల ఘన నివాళులు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02



తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో తొలి అమరవీరుడిగా నిలిచిన స్వర్గీయ పోలీసు కృష్ణయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సందర్భంగా సోమవారం కరీంనగర్ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం జరిగింది. నేతలు కొవ్వొత్తులు వెలిగించి, ఉద్యమ త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ సాధనలో కృష్ణయ్య ముదిరాజ్ చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. యువత ఆయన ఆత్మస్ఫూర్తిని అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కోలకాని నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్, అధ్యయన వేదిక అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్, కోశాధికారి గుంటుక శంకర్ ముదిరాజ్, గరిగే కోటీశ్వర్ ముదిరాజ్, బండారి శ్యామ్ ముదిరాజ్, బండారి పరుశురాం ముదిరాజ్, బుచ్చయ్య ముదిరాజ్, కనకవ్వ ముదిరాజ్, బాలలక్ష్మి ముదిరాజ్, సుధా ముదిరాజ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి..

**– సిరిసిల్ల మొత్తం బిజెపి కైవసం చేసుకుంది..**
**– జిల్లా అధ్యక్షుడు.. రెడ్డబోయిన గోపి.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02



స్థానిక ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ కోడె రమేష్ ఆధ్వర్యంలో పాత్రికేలా సమావేశం నిర్వహించారు, ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినగోపి హాజరై రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోవాలని, ఎన్నికల ప్రచారంలో కనబడే వ్యక్తులను ఎన్నుకోకుండా ప్రజల కొరకే నిత్యం సేవ చేసే అభ్యర్థులను మాత్రమే ఎన్నుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయన నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సైకిల్ పంపిణీ, మండలంలో పలు అభివృద్ధి పనులు చూసి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు,కార్యక్రమంలోజిల్లా అధ్యక్షునితోపాటు, జిల్లా ఇంచార్జ్, పొన్నాల తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షులు కోడే రమేష్, మాజీ అధ్యక్షులు, గంట అశోక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైనార్టీ జిల్లామోర్చా అధ్యక్షుడు, వాజిత్ హుస్సేన్, సీనియర్ నాయకులు, పత్తి స్వామి, దేవసాని కృష్ణ, సత్యనారాయణ, ఎక్కాల దేవి చంద్రం, సర్వోత్తమ్, నరేష్, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో తొలి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయండిసెంబర్ 1 ప్రజలకు అంకితం.

**– చారిత్రాత్మక ఘట్టానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ**

**– ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02

కొత్తగూడెం :డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. రేపు జరగనున్న ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి. డిసెంబర్ 2 మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది. కొత్తగూడెం ప్రాంతం విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది. జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం స్థాపన తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. ఈ ప్రాంత భౌగోళిక ప్రత్యేకతలు, ఖనిజ సంపద, పర్యావరణ వైవిధ్యం భూవిజ్ఞాన రంగానికి అమూల్యమైన వనరు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు శాస్త్రీయ ప్రపంచంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుంది అని తెలిపారు. భూగర్భ జలాలు, ఖనిజ సంపద నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక రంగాలకు నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ వర్సిటీ కేంద్ర పాత్ర పోషిస్తుంది అని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ తెలంగాణ శాస్త్రీయ అభివృద్ధి ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని రాసే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజున హుస్నాబాద్ పట్టణం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ...

**– అభివృద్ధి పేరిట సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే ముఖ్యమంత్రి బహిరంగ సభ... అన్నట్లు కనబడుతుంది**

**– సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడిస్తారు అనే భయం పట్టుకుంది....**

**– శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ...**

**– సర్పంచ్ ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడు తుంది ...**

**– బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో నే గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పనులు పూర్తి చేసింది...**

**– హుస్నాబాద్ నియోజకవర్గన్ని అభివృద్ధి చేసింది ఘనత సతీష్ కుమార్ గారిదే**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02




హుస్నాబాద్ పట్టణం లో ఈ నెల 3 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పేరిట నిర్వహించే బహిరంగ సభ కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు పూర్తికానున్నది ఈ రెండు సంవత్సరాల్లో హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవ ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎందుకు రాలేదు అని ప్రశ్నిస్తున్నాం గతం లోనే గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పేరిట నిధులు తీసుకొచ్చినం అని చెప్పి పనులకు శంకుస్థాపనలు చేసినారు తిరిగి మళ్ళీ అవే పనుల అవే నిధులు కోసం ముఖ్య మంత్రి బహిరంగ సభ పెట్టి పనులకు శంకుస్థాపన చేస్తారు అని చెప్పుతున్నారు మూడవ తేదిన నిర్వహించే ముఖ్య మంత్రి బహిరంగ సభ ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రచారం కోసమే అని బి ఆర్ యస్ పార్టీ ఆరోపిస్తుంది గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సర్పంచ్ ఎన్నికల కోసమే గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడు తున్నారు తప్ప గౌరవెల్లి ప్రాజెక్టు పనుల గురించి గౌరవ మంత్రి వర్యులు ఏనాడు ప్రత్యేక శ్రద్ధగా తీసుకొని పని చేయలేదు ప్రాజెక్టు కాలువల పనుల కోసం దాదాపు 430 కోట్ల రూపాయల నిధులు తీసుకోచ్చిమని గొప్పలు చెప్పుకున్నారు అవే నిధులు మళ్ళీ మంజూరు చేస్తారు అని ప్రకటిస్తున్నారు హుస్నాబాద్ ప్రాంత ప్రజలను మభ్య పెట్టడం కోసమే ప్రచారం చేసుకుంట్టున్నారు తప్ప గౌరవెల్లి ప్రాజెక్టు పనులు చేసింది ఏమి లేదు హుస్నాబాద్ పట్టణం లో ప్రతి వార్డు కు 50 లక్షల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తాం పనులకు శంకుస్థాపనలు చేసినారు కానీ సంవత్సరం గడిచిన ఆ పనులు కొన్ని వార్డు ల్లో పనులు కుడా ప్రారంభం చేయలేదు అదేవిధంగా అకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకుంటాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతం లో కుడా ఒక్క రూపాయి కుడా ఇవ్వలేదు మళ్ళీ నష్టపరిహారం ఇస్తాము ప్రకటించి ఇప్పుడు కుడా దాదాపు నెల గడిచిన కుడా పరిహారం ఇచ్చే పరిస్థితి లేదు మరియు సన్నం రకం వడ్ల కు బోనస్ ఇస్తాము అని ఇప్పటి వరకు ఇవ్వలేదు గతం లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదు మళ్ళీ సర్పంచ్ ఎన్నికల్లో గెలువడం కోసం అభివృద్ధి కార్యక్రమాల పేరిట జిల్లాల ముఖ్య మంత్రి బహిరంగ సభలు పెడుతున్నారు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు ఓడిస్తారు అనే భయం పట్టుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నేరవేస్తారో ముఖ్య మంత్రి బహిరంగ సభ లో చెప్పాలని బి ఆర్ యస్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య,అయిలేని మల్లికార్జున రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎం ఏ అన్వర్ పాషా,బి ఆర్ యస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాం, అక్కన్నపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాస శ్రీనివాస్ పట్టణ యువత అధ్యక్షులు వికా,స్ యాదవ్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు బొజ్జ హరీష్, సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి,భూక్యా రాజు నాయక్,శ్యాంసుందర్ గౌడ్, గూల్ల పైడిద్ద రాజు,గూల్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు. అభినందనల తో....బి ఆర్ యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి .అయిలేని మల్లికార్జున రెడ్డి

# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బషీర్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02




రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి వివేక్ వెంకట స్వామి రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న నిరంతర సేవలను అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు పొట్లపల్లి సత్యనారాయణ, రమణ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాలింగ్ గౌడ్, లక్ష్మణ్, అశోక్, రవీందర్, భరత్, హాజీ, శంకర్, కుసుమ రాజు,మల్లయ్య, వెంకట్ రెడ్డి, ప్రశాంత్, రఘు, మహేష్, రాజేష్, సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ నామినేషన్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సమీక్ష

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 02



రెండో విడత సర్పంచ్ లా నామినేషన్ సందర్భంగా జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లచ్చక్కపేట్ రాయికల్ మండలం ఆలూరు నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పరిశీలించారు నామినేషన్ ప్రక్రియ పై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు అలాగే 100 మీటర్ల పరిధి నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు



## మహేష్ బాబు రాజమౌళి కాంబో నుంచి వరుస సర్‌ప్రైజ్‌లు..

**సూ**పర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా గురించి ఇప్పటికే సినీ ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇండియన్ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేని స్థాయిలో, హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సూపర్ స్కేల్ విజువల్స్, అడ్వెంచర్ థీమ్, ఇంటర్నేషనల్ టెక్నికల్ టీమ్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించారు. ప్రతి ఫ్రేమ్ హాలీవుడ్ స్థాయిలో ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఈ సినిమా టైటిల్, మహేష్ బాబు లుక్, ఇందుకోసం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. రాజమౌళి ఇప్పటికే అభిమానులకు ఒక సూపర్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్న పృధ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. "కుంభ" అనే అంగవైకల్యం కలిగిన వ్యక్తిగా ఆయన లుక్ రోబోటిక్ వీల్‌చెయిర్‌లో కూర్చున్న శైలిలో ఉండి, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ లుక్ చూసి ఫ్యాన్స్ %-% "ఇది రాజమౌళి విజన్‌కి నిదర్శనం" అని కామెంట్లు చేస్తున్నారు. ఇక మరో మైండ్‌బ్లోయింగ్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేస్తున్నాడు జక్కన్న. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్‌ను నవంబర్ 11న విడుదల చేయనున్నారు. ఈ అప్డేట్‌ను అదే రోజు అధికారికంగా ప్రకటించి, లుక్‌ను రివీల్ చేయబోతున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. రాజమౌళి సినిమాలు ఆలస్యమైనా, అప్డేట్స్ మాత్రం వరుసగా ఇస్తున్నారని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "సినిమా ఎప్పుడో రానుందిలే కానీ, జక్కన్న ఇచ్చే సర్‌ప్రైజ్‌లు చాలు ఫుల్ ఫీలింగ్ వస్తోంది!" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి ం మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై క్రేజ్ రోజు రోజుకి పెరుగుతోంది. ఇక నవంబర్ 11, 15 తేదీలతో ఈ ఫ్యాన్ ఫెస్టివల్ మరింత వేడెక్కనుంది!





## చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక

మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్టలు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్టలు పెట్టిన విషయం తెలిసిందే.



## సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన అనుపమ.. ఎందుకంటే?

సోషల్ మీడియా వేదికగా తనను వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ నటి అనుపమ పరమేశ్వరన్ కేరళ సైబర్ క్రైమ్ పోలీసుల్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఓ ఇన్‌స్టా ప్రొఫైల్ కొన్ని రోజుల క్రితం నా దృష్టికొచ్చింది. నేను, నా ఫ్యామిలీ, నా సహనటులే లక్ష్యంగా అసత్య ప్రచారాలతో కూడిన పోస్టులు ఆ ప్రొఫైల్‌లో కనిపించాయి. అందులో కొన్ని మార్ఫింగ్ ఫొటోలు కూడా ఉన్నాయి. నాపై ద్వేషంతో కొన్ని ఫేక్ అకౌంట్లను కూడా ఆ వ్యక్తి సృష్టించినట్టు తెలిసి షాకయ్యా, బాధపడ్డాను కూడా.ఈ వ్యవహారం శృతి మించకూడదనే పోలీసులను ఆశ్రయించా. వారు కూడా వెంటనే స్పందించారు. చట్టవ్యతిరేకమైన ఈ చర్యలకు పాల్పడ్డ వ్యక్తిని వారు సత్వరమే కనిపెట్టారు. అయితే.. బాధ కలిగించే విషయం ఏంటంటే.. ఈ తప్పు చేసిన వ్యక్తి ఓ స్త్రీ. పైగా ఆమె 20ఏళ్ల యువతి. ఆమెది చాలా చిన్నవయసు. అందుకే.. ఆమె భవిష్యత్ పాడవ్వకూడదని వివరాలు పంచుకోవడం లేదు.' అంటూ చెప్పుకొచ్చారు అనుపమ పరమేశ్వరన్.



## మనవడొస్తున్నాడు..

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, దివంగత ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా తెరంగేట్రం చేయబోతున్నారు. ఆర్‌ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో విజయాలను అందుకున్న అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకుడు. పి.కిరణ్ నిర్మాత. ప్రతిష్ఠాత్మక వైజయంతీ మూవీస్ అధినేత సి.అశ్వనీదత్ సమర్పకుడు. సూపర్‌స్టార్ కృష్ణతో 'అగ్నిపర్వతం' వంటి బ్లాక్‌బస్టర్‌ని నిర్మించిన అశ్వనీదత్.. 'రాజకుమారుడు' సినిమాతో మహేశ్‌బాబును హీరోగా వెండితెరకు పరిచయం చేశారు.ఆయన సమర్పణలోనే జయకృష్ణ ఘట్టమనేని కూడా పరిచయం కానుండటం విశేషం. నటన, నాట్యం, సంభాషణాపటిమ, పోరాటాలు తదితర అంశాలపై శిక్షణ తీసుకొని, పక్కా తెలుగు హీరోగా అలరించేందుకు జయకృష్ణ సిద్ధమయ్యారని, ఏడు కొండల నేపథ్యంలో నిజాయితీ, రియలిజం, భావోద్వేగాల మేళవింపుగా సాగే ప్రేమకథ ఇదని మేకర్స్ తెలిపారు.

## రజనీకి అరుదైన గౌరవం

### అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్‌ఎఫ్‌ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com